బస్తీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

వనస్థలిపురం, ఫిబ్రవరి 24 : బస్తీల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్‌లోని వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం ఆయనను కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలకు దీటుగా బస్తీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి రామాచారి, వెంకటేశ్, భిక్షపతిగౌడ్, జై సంఘ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్ కాలనీ నూతన కార్యవర్గం

అధ్యక్షుడు దశరథ్

మన్సూరాబాద్, ఫిబ్రవరి 24: నాగోల్ డివిజన్ పరిధి హనుమాన్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా దశరథ్, గౌరవ అధ్యక్షుడిగా సంతోష్‌సింగ్, ఉపాధ్యక్షుడిగా కొండయ్య, ప్రధానకార్యదర్శిగా వినోద్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా సురేందర్, కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరాములు, నాగేశ్వర్‌రావు, సుబ్బయ్య, నర్సింగ్‌రావు నియమితులయ్యారు.

రూ. 122 కోట్లతో మీర్‌పేట అభివృద్ధి

మీర్‌పేట కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

- మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో రూ.75 కోట్లు ప్రత్యేక నిధులు తెచ్చాం
- రద్దు చేసిన రూ.50 కోట్లు తిరిగి ఇవ్వాలి
- చెరువుల సుందరీకరణకు రూ. కోటి కేటాయింపు
- మీర్‌పేట కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి24: మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌ను రూ.122 కోట్లతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎజెండాలో ఉన్న 46 అంశాలపై సభ్యులు చర్చించారు. ఎజెండాలో ఉన్న అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.75 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకు వచ్చామన్నారు. మహేశ్వరం నియోజక వర్గానికి ఒక్క రూపాయి కూడా తేలేని వారు ప్రజల మధ్యన చిచ్చు పెట్టడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. పిచ్చి లెక్కలు చేస్తున్న వారి మాటలను ప్రజలు నమ్మకూడదన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజల మధ్యకు వచ్చి ప్రకటించిన నిధులను రద్దు చేయడం పై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలపైన, మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పైన ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న రద్దు చేసిన రూ.150 కోట్లను రిలీజ్ చేయాలన్నారు. బడంగ్‌పేటకు రూ.50కోట్లు, మీర్‌పేటకు రూ.50 కోట్లు, జల్‌పల్లి మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, తుక్కుగూడ మున్సిపాలిటీకి రూ.25 కోట్ల ఎస్‌జీఎఫ్ నిధులు తీసుకు వచ్చామన్నారు. నిధులు తీసుకు రాలేని వారు అవిశ్వాసాలు పెట్టి గందరగోళం చేయాలని చూస్తున్నారన్నారు. మీర్‌పేట అభివృద్ధికి మేయర్ దీర్గా దీప్‌లాల్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. మీర్‌పేట పెద్ద చెరువు సుందరీకరణకు మరో కోటి రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. క్రీడా మైదానాల అభివృద్ధికి కోటి కేటాయించడం జరిగిందన్నారు. మూడు శ్మశాన వాటికలను అభివృద్ధి చేయిస్తామన్నారు. పట్టణ ప్రకృతి వనాలు,పల్లె ప్రకృతి వానాలతో ఎంతో ప్రగతి సాధించామన్నారు. పుట్‌పాత్‌ల పైన నిర్మాణాలను, బోర్డులను తొలగించాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

కందుకూరు. ఫిబ్రవరి 24 : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పులిమామిడిలో గల చీకటి వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహించిన స్వామివారి కల్యాణంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆనేగౌని అంజయ్యగౌడ్, ఆనేగౌని దేవీపాండుగౌడ్, మాజీ ఎంపీపీ ఆనేగౌని సంధ్య దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ రాజమ్మ, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

న్యాక్ బృందాన్ని కలిసిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చంచల్‌గూడ డిగ్రీ కాలేజీలో న్యాక్ బృందం తనిఖీ

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 24:చంచల్‌గూడ డిగ్రీ కాలేజీలో న్యాక్ బృందం తనిఖీ నిర్వహించింది. న్యాక్ అక్రిటిడేషన్ కోసం దరఖాస్తు చేయడంతో ప్రొఫెసర్‌ల బృందం రెండు రోజుల పాటు తనిఖీలు నిర్వహించారు. వివిధ అం శాల పై పూర్వ విద్యార్థులు, కాలేజీ సిబ్బంది, అధ్యాపకులు, వర్కింగ్ స్టాఫ్, ప్రజాప్రతినిధులతో ప్రొఫెసర్లు అభిప్రాయాలను సేకరించారు. శనివారం మధ్యాహ్నం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ప్రొఫెసర్‌లు గోరఖ్‌పూర్ నుంచి వినీత పాఠక్, మహారాష్ట్ర అమరావతి నుంచి రాజేశ్ జైపూర్‌కర్, డెహ్రాడూన్ నుంచి వినయ్ ఆనంద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ చంచల్‌గూడ డిగ్రీ కాలేజీలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. కొత్తగా కాలేజీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులక కావల్సిన వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్‌లు కాలేజీలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థులకు విద్యా బోధన పై ప్రొఫెసర్‌ల బృందం సంతృప్తి చెందినట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట రమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

సైదాబాద్, ఫిబ్రవరి 24 : మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగడానికి ప్రతి ఒక్కరూ కుట్టు శిక్షణ పొందాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల సూచించారు. శనివారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని హరిజనబస్తీ, శంకేశ్వరబజార్‌లో ఏర్పాటు చేసిన మహిళ కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా ప్రయత్నాలు చేయాలని, అందుకోసం ప్రతి మహిళ కుట్టులో ప్రావీణ్యం సాధించాలన్నారు. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందిన అందరికీ కుట్టు మిషన్లను అందిస్తామని హామీ ఇచ్చారు. శంకేశ్వరబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లైన్‌లో జలమండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. మురుగునీటి పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం శీలారాణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహార్, నాయకులు సుమంత్ గౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

కందుకూరు. ఫిబ్రవరి 24 : కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. శనివారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఆయన ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. చాలిచాలనీ జీతాలతో వారు పూట గడుపుతున్నారని, వారికి చెల్లించాల్సిన వేతనాలను ప్రతి నెలా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్యాణ్, శ్రీనివాస్, లావణ్య,శోభ, అండాలు, లక్ష్మమ్మ పాలొన్నారు.

అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ

బడంగ్‌పేట, ఫిబ్రవరి24: ఉపాధ్యాయులు కొత్తదనం నేర్చుకొని విద్యార్థులలో నైపుణ్యత పెంచాలని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్‌లో ఉన్న స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి 19 నుంచి 24 వరకు ఉపాధ్యాయులకు నైపుణ్య అభివృద్ధి కార్యమాలు నిర్వహించారు. గూగుల్ కృత్రిమ మేధ సదస్సు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్, డీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మి క విలువలతో కూడిన వైజ్ఞానిక విద్యను అందించాలి

మలక్‌పేట, ఫిబ్రవరి24: ఆధ్యాత్మిక విలువలతో కూడిన వైజ్ఞానిక విద్యను అందించటం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంతోపాటు నైతిక విలువలు, ప్రేమ, కరుణ, సహనం, క్షమాపణ వంటి వ్యక్తిత్వ వికాస విలువలు పెంపొంది అంతర్గత, బాహ్య నైతికత మధ్య సమతుల్యతను కలిగి ఉంటారని డీఆర్‌డీఓ శాస్త్రవేత్త డాక్టర్ కరుణనిధి సుబ్రమణ్యం అన్నారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో 'ఆధ్యాత్మిక విలువలతో కూడిన వైజ్ఞానిక విద్య, దాని ఆవశ్యకత' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రాపంచిక జీవన విధానంలో అర్థవంతంచేసే నైతిక, ఆధ్యాత్మిక విలువలు మృగ్యమైపోతున్నాయన్నారు. విద్యార్థినులు వైజ్ఞానిక అంశాలతో కూడిన రంగవల్లులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనిబీసెంట్ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాం సుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి, ఏఓ రవీందర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాం సుందర్‌రెడ్డి, రాజవల్లి , విద్యార్థినులు

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

దివ్యాంగురాలి వివాహానికి ఉప్పల చేయూత

మన్సూరాబాద్, ఫిబ్రవరి 24: నిరుపేద కుటుంబాల్లో జరుగుతున్న వివాహాలకు ఉప్పల ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో చేయూతనిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తెలిపారు. సంగారెడ్డికి చెందిన దివ్యాంగురాలు ప్రవళిక వివాహం ఇటీవల నిశ్చయమైంది. ఆమె కుటుంబం ఆర్థిక పరిస్థితిపై కొందరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగురాలు, పెండ్లి కూతురు ప్రవళికకు పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్, అమ్మ ఫౌండేషన్ నిర్వాహకుడు నాగమళ్ల అనిల్‌కుమార్, అరుణ, మెరుగు శివకృష్ణ, తుల్జమ్మ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాల

మనోబలాన్ని పెంచేందుకే విజయ సంకల్ప యాత్ర

మన్సూరాబాద్, ఫిబ్రవరి 24: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించడం వలన నష్టం జరిగిందని.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అలా జరుగకుండా చూస్తామని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పరుషోత్తం రూపాల అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ సంకల్ప యాత్రపై నాగోల్, జైపురికాలనీలోని కాత్యాయాని గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల మనోబలాన్ని పెంచడానికి విజయ సంకల్ప యాత్రను జరుపుతున్నామని తెలిపారు. మూడోసారి నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో స్థానానికి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, నాయకులు చాడా సురేశ్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చిం తల అరుణ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్బీనగర్, ఫిబ్రవరి 24 : ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. శనివారం మోహన్‌నగర్ కమర్షియల్ టాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మల్లారెడ్డి సేవా ట్రస్టు సహకారంతో సన్‌షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఆర్యోగాలను కాపాడుకునేందుకు తరుచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్, చైతన్యపురి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తపేట డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, జాతీయ యువజన అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు బొగ్గారపు వరుణ్ చంద్ర, సన్‌షైన్ ఫౌండేషన్ ప్రతినిధులు నేమూరి శరణ్ గౌడ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలి

వనస్థలిపురం, ఫిబ్రవరి 24 : ఇంటర్ విద్యార్థుల హాల్ టికెట్లు వెంటనే ఆన్‌లైన్‌లో ఉంచాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఇంటర్మీడియట్ విద్యా మండలి డైరెక్టర్ శృతి ఓఝాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో ఉంచాలన్న నిబంధన ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కళాశాల యాజమాన్యానికి 20 రోజుల ముందు అందుబాటులో ఉంచి, విద్యార్థులకు మా త్రం పరీక్ష ముందురోజు వరకు ఆన్‌లైన్‌లో పెట్టడం లేదన్నారు. వెంటనే హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, బచ్చు రామకృష్ణ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు కృషి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు. ఫిబ్రవరి 24 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పులిమామిడిలో జరుగుతున్న చీకటి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కృష్ణానాయక్. బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి,కో ఆర్డినేటర్ ఎంపీ అబ్జల్ భేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించండి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 24: మన్సూరాబాద్ సర్వేనం. 5లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మునగాల హరీశ్‌రెడ్డి, పాతూరి శ్రీధర్‌గౌడ్ కోరారు. మన్సూరాబాద్, శ్రీరామ్‌నగర్‌కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన్సూరాబాద్ సర్వేనం. 5లో ఒకే పట్టాను చూపుతూ ఒక మహిళ 600 గజాల స్థలాన్ని కబ్జా చేసిందని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్, సరూర్‌నగర్ మండల తాసీల్దార్‌కు గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నాయకులు యంజాల జగన్, మెరుగుమల్ల విజయ్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతి పాండు

కందుకూరు. ఫిబ్రవరి 24 : విద్యార్థుల ఆరోగ్యం పై ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ మంద జ్యోతి పాండు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బైరాగిగూడ గేటు వద్ద గల గురుకుల పాఠశాలను ఆమె తనిఖీ చేయగా విద్యార్థులు అంటు వ్యాధులతో అవస్థలు పడుతున్న విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమె ప్రత్యేకంగా చొరవ తీసుకొని శనివారం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టరు రాధిక సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దని సూచించారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

కందుకూరు, ఫిబ్రవరి 24 : మండల పరిధిలోని పులిమామిడి చీకటి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన అనంతరం పంచామృత అభిషేకం, గోమాత పూజలు, నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అంగరంగా వైభవంగా పూజారి రాజశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. కల్యాణానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, వికారాబాదు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి కల్యాణంలో పాల్గొని ఆశీస్సులను తీసుకున్నారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, బుక్క శ్రావంతి పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవతా మూర్తులను కల్యాణానికి తీసుకువస్తున్న గ్రామస్తులు

ఇండస్ట్రీస్ హౌసింగ్ సొసైటికీ న్యాయం చేయాలి

సైదాబాద్, ఫిబ్రవరి 24 : ప్రభుత్వ ఉద్యోగులుగా తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన ప్లాట్ల స్థలాలు ఆక్రమణకు గురికావటంతో నలభై ఏండ్లు తాము చేస్తున్న న్యాయ పోరాటాన్ని ప్రభుత్వం పరిష్కరించాలని ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ హౌసింగ్ సొసైటీ కన్వీనర్ కె.ఎస్.ఆర్. మూర్తి కోరారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ 1976లో 247 మందితో ఏర్పాటు చేసుకొని 1981లో సింగరేణి కాలనీలో ప్రభుత్వ భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. కొంతమంది తమ భూమిని ఆక్రమించుకున్నారని, దీంతో స్థలం కోసం ఎదురుచూస్తున్న కొంతమంది మరణించారని, మరికొంతమంది వృద్ధాప్యంలో అద్దె ఇండ్లలో జీవిస్తున్నారని తెలిపారు. ఆక్రమణకు గురైన తమ భూమిని అప్పగించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఎన్నిపార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. సొసైటీ అధ్యక్షుడు బాలప్రసాద్, కో కన్వీనర్ ఉదయ్ చంద్, కోశాధికారి మల్లికార్జున శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో తమ సమస్యను వెల్లడిస్తున్న ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు

సంత్ సేవాలాల్ మహరాజ్‌కు ఘన నివాళి

ఆర్కేపురం, ఫిబ్రవరి 24 : శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి కార్యక్రమాన్ని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి శశిధర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా కోర్టు అధ్యక్షుడు రవీందర్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవరెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ హైకోర్టు సాయిచక్రవర్తి, సీనియర్ అడ్వకేట్ ముంగిలాల్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, చిన్నా నాయక్, జమ్లా నాయక్, బాలు నాయక్, రవి, బద్రు, లాలునాయక్, కృష్ణ, వీరన్న, రామ్ పవార్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిలో మాట్లాడుతున్న శశిధర్‌రెడ్డి

PUBLIC NOTICE

This Notice issued for my client **MR. SATHISH CHENNAGOUNI, S/o. GNANESHWAR CHENNAGOUNI**, aged about 40 years, Occupation: Software Employee, R/o. H. No.21-123, Flat No.301, Shri Residency, Syndicate Bank Colony, Near Syndicate Bank Colony Community Hall, Saroornagar, Ranga Reddy District-500060, Telangana State, India, Aadhar No. 9335 3480 8828., Informing General Public that my client have intend to purchase the Flat No. G-1, House No. 11-13-1268/G1 (PTIN No.1031116578), in Ground Floor of **"S.V.C.SAI GAYATHRI KRUPA NILAYAM"**, having Plinth area of 1795 Square Feet, including common areas and balconies along with 100 Sq. Feet of Car parking and with undivided share of land admeasuring 72.5 Square yards or its Equivalent to 60.61 Sq. Mtrs, out of 500 Square yards, on Plot No.60, forming part of Survey No.7/B, Situated at Vasavi Colony, Saroornagar Village and Mandal, Ranga Reddy District, within the limits of L.B. Nagar Circle, GHMC, Telangana State, through Registered Sale Deed vide Document No. 1318/2021 of Book-I, dated 18-02-2021, Registered at S.R.O. Saroornagar, from the absolute owner and possessor of the said property **MR. GARIPALLI HARIKRISHNA, S/o GARIPALLI RAJ MOHAN**, aged about 42 years, Occ: Business, R/o H. No.17-1-391/S/226, Singareni Colony, Hyderabad currently residing at # 24751, Miners Mill Pl, Aldie, Virginia 20105, U.S.A, Aadhar No. 3733 6941 8699, and willing to complete the sale transaction by getting executed Sale Deed in my Client's favour, if any person is having any claim or objection over said property he will contact in person within 7 days with all relevant documents in support of their claim, else my client will proceed with sale transaction treating that there is no claim or objections and my client will not responsible for the claims made after the said time.

Sd/- **AHMED EHTESHAM KAWKAB**
M.B.A., LL.M
Advocate
C/o. BRAINSTORM LEGAL ADVOCATES
Al, Banjara Saman, # 8-2-701/2/2, Road. No. 12, Banjara Hills, Hyderabad - 500034
Contact No. +91-9949452405., 9440742801
E-mail : kawkab1adv@gmail.com